بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 28.02.2025 (Telugu)**

# ఘజ్వ ఖైబర్ నేపథ్యంలో
# మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 28.02.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

---

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర అనుసారంగా ఖైబర్ యుద్ధంలో వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శంగా ఎలా నిలిచిరో ప్రస్తావన జరుగుతుండెను. యుద్ధం తర్వాత యూదుల తరపున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుటకు కుట్ర జరిగెను. విషం కలిపిన మేక మాంసం తినిపించుటకు ప్రయత్నించబడెను. దీని వివరాలు ఇట్లు గలవు. ఖైబర్ జయించబడెను. యూదులు ఘోర పరాజయానికి గురైన తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దయ, కరుణతో వారిట్లు ప్రయోజనం పొందిరి. అనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని క్షమించడమే కాక ఖైబర్‌లో నివాసముండుటకు వారికి అనుమతి ప్రసాదించిరి. ప్రజలు ప్రశాంతమైనప్పుడు ఒక రోజు యూదుల నాయకుడైన సలామ్ బిన్ మిష్కమ్ భార్య హారిస్ కుమార్తె జైనబ్ నామము గల మహిళ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు మేక మాంసం కూర అందించి దీనిని నేను మీ కొరకు తెచ్చానని చెప్పెను. ఈ కుట్రలో ఈ మహిళ ఒక్కతే పాల్గొనక మరికొందరు ఇతరులు కూడ పాల్గొనిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంతో ఆ మాంసం కూర వడ్డించబడెను. అక్కడ హజ్రత్ బిషర్ బిన్ బరా (రజి) తో పాటు మరికొందరు ఇతర అనుచరులు (రజి) కూడ ఉండిరి. దానిలో నుండి తొంటి మాంసపు ముక్కను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకొని ఒక చిన్న ముక్కను భుజించిన వెంటనే ఇట్లు ఆదేశించిరి. తమ చేతులు ఆపుకోండి ఇందులో విషం ఉన్నది. హజ్రత్ బిషర్ బిన్ బరా (రజి) ఇట్లు వేడుకొనిరి. నేను దానిని భుజించినప్పుడు నాకు కొంత తెలిసింది. కాని వారి సల్లల్లాహు అలైహి వసల్లం భుజించరని నేను ఏమియును చెప్పలేదు. కాని వారు సల్లల్లాహు అలైహి వసల్లం నోటి నుండి ఆ ముక్కను ఉమ్మివేసినప్పుడు నా కంటే ఎక్కువ వారి సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల నేను ఆందోళనకు గురైతిని. కాని వారు సల్లల్లాహు అలైహి వసల్లం దానిని భుజించకుండా ఉమ్మివేసినందుకు నాకు ఆనందం కలిగెను. హజ్రత్ బిషర్ బిన్ బరా (రజి) ఇంకా తమ స్థలం నుండి లేవక ముందే వారి శరీర రంగు మారడం మొదలయ్యెను. అనంతరం ఎంత అనారోగ్యానికి గురైనారనగా స్వయంగా పక్క మార్చుకొనుట కూడ అసాధ్యమయ్యెను. సుమారు ఒక సంవత్సరం తర్వాత వారు (రజి) మృతి చెందారు. కొన్ని కథనాల ప్రకారం హజ్రత్ బిషర్ (రజి) తాము కూర్చున్న చోట నుండి లేవక ముందే వారు (రజి) మృతి చెందిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళను

పిలిపించిరి. ఇట్లడిగిరి. ఈ పని చేయడానికి నీకు చెప్పినదెవరు? ఆ మహిళ ఇట్లు సమాధానమిచ్చెను. నేనిట్లు భావించితని. ఒక వేళ మీరు రాజు అయినచో మీ నుండి మాకు మోక్షం లభించును. కాని మీరు సందేశహరుడైనచో మీకు వాస్తవం తెలిసిపోవును. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళను క్షమించిరి. కాని మరొక కథనం ప్రకారం బిషర్ బిన్ బరా (రజి) అమరులైన తర్వాత ఆమెకు మరణ శిక్ష విధించబడెను. సహీ బుఖారిలోని ఒక కథనం ప్రకారం ఆమెకు మరణ శిక్ష విధించబడలేదు.

సహీ బుఖారిలో హజ్రత్ ఆయిషా (రజి) ద్వారా ఉల్లేఖించబడిన ఒక కథనం ప్రకారం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన అనారోగ్యంలో ఇట్లనేవారు. ఓ ఆయిషా! నేను ఖైబర్‌లో భుజించిన భోజనం వలన నాకు సదా నొప్పి కలుగుతుంది. ఆ విషం వలన నా నరాలు తెగిపోతున్నట్లు నేను భావిస్తుంటాను. అందుకే కొందరు విశ్లేషకులు ఖైబర్‌లో భుజించిన ఆ విషం వల్లనే వారు సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారని, అందుకే వారు ఉత్తమోత్తమ అమరులని వ్రాశారు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఇటువంటి నాటకం అవసరం లేదు. సందేశహరుడు ఎంతటి గొప్ప స్థాయి కలిగి ఉంటాడనగా అతడు సత్యమూర్తి, అమరుని స్థాయి కూడ కలిగి ఉంటాడు. ఈ విషంతో రక్షించబడుటను యూదులైతే మహిమగా భావించారు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బూటకపు ప్రవక్త కాదని దీనిని ఒక సాక్ష్యంగా భావించారు. కాని అమాయక ముస్లింలు ఈ విషం ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అమరత్వంను నిరూపించుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషం వలన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముమ్మాటికి మృతి చెందలేదు. కాని కొంత నొప్పిని వారు సల్లల్లాహు అలైహి వసల్లం భావించేవారు.

ఖైబర్ యుద్ధంలో హజ్రత్ సఫియ్యాహ్ (రజి)తో వివాహ ప్రస్తావన కూడ లభిస్తుంది. ఖైబర్‌లో యుద్ధ ఖైదీలను ఒక చోట చేర్చినప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతితో హజ్రత్ దహ్యా (రజి) హుయ్యి బిన్ అక్తబ్ కుమార్తె సఫియ్యాహ్ (రజి)ను తీసుకొనిరి. అప్పుడొక వ్యక్తి వారి సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనెను. హుయ్యి బిన్ అక్తబ్ కుమార్తె బనూ ఖురైజ మరియు బనూ నజీర్ (తెగల) రాకుమారి. కావున ఆమెను మీరు సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరొకరు తీసుకొనుట సముచితం కానేకాదు. అతణ్ణి (దహ్యా)ను పిలవమని వారు సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిరి. ఆమె తప్ప మరొకరిని తీసుకొమ్మని వారు సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిరి. హజ్రత్ అనస్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫియ్యాహ్ (రజి)కు స్వతంత్రం ప్రసాదించిరి. ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌లో ఒక కథనం ఇట్లు ప్రస్తావించబడెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫియ్యాహ్ (రజి) కు స్వతంత్రం ప్రసాదిస్తు ఇట్లనిరి. నేను నీకు స్వతంత్రం అందిస్తున్నాను. నువ్వు కోరినచో నాతో వివాహం చేసుకోవచ్చును లేదా నువ్వు కోరినచో తమ తెగ వైపు తిరిగి పోవచ్చును. బదులుగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో వివాహం చేసుకొనుటను హజ్రత్ సఫియ్యాహ్ (రజి) ఇష్టపడిరి.

ఖైబర్ సమస్యలన్నిటిని ముగించుకొని అక్కడి నుండి వారు సల్లల్లాహు అలైహి వసల్లం బయలు దేరిరి. సుమారు ఆరు మైళ్ళ దూరం ప్రయాణించిన తర్వాత హజ్రత్ సఫియ్యాహ్ (రజి) తో వివాహ వేడుకను పూర్తి చేసుకోనుటకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం విడిది చేయాలని భావించిరి. కాని హజ్రత్ సఫియ్యాహ్ (రజి) కోరిక మేరకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణం కొనసాగించి 12 మైళ్ల దూరాన విడిది చేసిరి. అక్కడ హజ్రత్ సఫియ్యాహ్ (రజి)తో వివాహం జరిగినది. హజ్రత్ సఫియ్యాహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఖైబర్‌కు సమీపంలోనే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విడిది

చేయాలని భావించిరి. కాని నా జాతి వారికి ఏదైనా ప్రమాదం కలిగించవచ్చునని నేను భయపడితిని. అందుకే అక్కడ విడిది చేయకుండా మరికొంత దూరాన ఆగాలని నేను వేడుకొంటిని. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తమ సద్గుణాల ప్రభావం వల్లనే మొత్తం ప్రపంచంలో వారి సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ఎక్కువ మరెవరు అభిమానిగా ఆమెకు లేకుండిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గుడారం బయట హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ (రజి) తన ఖడ్గం పట్టుకొని రక్షణగా నిలబడుట మరియు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ (రజి) గారి అమాయక అభిమానం పట్ల వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థన చేయు ప్రస్తావన కూడ లభిస్తుంది. మరుసటి రోజు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా గౌరవనీయ, సాదా పద్ధతిలో వలీమా విందు ఏర్పాటు చేయబడెను. మూడు రోజుల విడిది తర్వాత అక్కడి నుండి బయలు దేరిరి. హజ్రత్ సఫియ్యహ్ (రజి) స్వతంత్రతనే వారి మెహెర్ హక్కుగా నిర్ణయించబడెను. ఈ సందర్భంన హజ్రత్ సఫియ్యహ్ (రజి) గారి ఒక స్వప్న ప్రస్తావన కూడ లభిస్తుంది. ఆమె ఇట్లు ఉల్లేఖించారు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం రాక కంటే కొన్ని రోజుల ముందు స్వప్నంలో నేనిట్లు చూశాను. యస్రబ్ నుండి ఒక చంద్రుడు వచ్చి నా జోలిలో పడినట్లు నేను స్వప్నంలో చూశాను. హజ్రత్ సఫియ్యహ్ (రజి) హిజ్రీ 50వ సం॥లో మృతి చెందారు. జన్నతుల్ బఖీ (ఖబ్రిస్తాన్) లో వారు (రజి) సమాధి చేయబడిరి.

హజ్రత్ సఫియ్యహ్ (రజి) వివాహం గురించి పశ్చిమ రచయితలు చెడు పద్ధతిలో విమర్శిస్తారు. అనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫియ్యహ్ (రజి) అందచందాల పొగడ్తలు విన్నప్పుడు హజ్రత్ దహ్యా (రజి)తో తిరిగి తీసుకొని తాము స్వయంగా వివాహం చేసుకున్నారు. దీని గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) గారి ఒక ఉపదేశంను కూడ హుజూరె అన్వర్ వినిపించారు. ఓటమికి గురైన దేశ అధినేత కుమార్తె లేదా భార్యను వివాహమాడు ఆచారం అరబ్ దేశంలో కొనసాగు తుండెను. తద్వారా ఆ దేశంలో శాంతి స్థాపన, ఆ దేశ ప్రజల పట్ల ఆదరాభిమానాలు ఏర్పడేవి. ఇలా పౌరులందరితో పాటు రాజ కుటుంబం కూడ సంతృప్తి చెందెడిది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. విమర్శకులు ప్రస్తావిస్తున్న కారణం కాక మరో ఉద్దేశంతో వారు సల్లల్లాహు అలైహి వసల్లం వివాహమాడుటకు నిర్ణయం తీసుకొనిరి. ప్రధాన కారణం అల్లాహ్ ఆశయముంటుంది. అల్లాహ్ ఆదేశించనిదే వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఎటువంటి అడుగు ముందుకు వేసేవారు కాదు. ఈ విషయాన్ని స్వయాన అల్లాహ్ తఆలా ఇట్లు బోధించెను. “నా ప్రార్థనలు (నమాజ్), బలి దానము, త్యాగము, నా జీవితము, నా మరణము సర్వలోక ప్రభువైన అల్లాహ్ కొరకే” నని నీవు పలుకుము. పనులన్ని అల్లాహ్ కొరకు చేస్తున్న వ్యక్తి, అనుక్షణం దైవ మార్గదర్శకం పొందుతున్న వ్యక్తి ఇంత పెద్ద నిర్ణయం స్వయంగా ఎలా తీసుకోగలుగుతాడు. ఈ వివాహములన్నిటిని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ కొరకు మాత్రమే చేసుకున్నారు. వాటి శుభప్రదమైన ఫలితాలు ఎంతో దూరదృష్టి కలిగి ఉండెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తమ ఒక పుస్తకం ‘ఆయీనా కమాలాతె ఇస్లాం” లో ఇట్లు పేర్కొన్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి పని, వ్యాఖ్య దైవవాణితో ఖాళీ లేకుండెనని అనుచరులు నిస్సందేహంగా విశ్వసించేవారు....వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో ఆ ఉనికి ప్రమాణంగా నాతో వెలువడుతున్న మాటగాని లేదా పని గాని ప్రతిది అల్లాహ్ తఆలా తరపుననే. ఇదే హదీసుల పుస్తకాలలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఊహాజనిత పొరపాటు ప్రస్తావించబడెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి మాట, పని దైవవాణితో సంభవించినప్పుడు ఈ పొరపాటు ఎలా జరిగిందని

ఎవరైనా ప్రశ్నించవచ్చును. వాస్తవానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఆ పొరపాటు కూడ కొనసాగ లేదు. దీనికి సమాధానమిస్తు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మేము ఈ ఊహాజనిత పొరపాటును కూడ దైవవాణితో ఖాళీగా ఉన్నట్లు భావించం. ఎందుకనగా ఇదేదో సాధారణ విషయం కాదు.....కొన్ని సందర్భాలలో కొన్ని ప్రత్యేక ఉద్దేశాల దృష్ట్యా సందేశహరుల అవగాహన, ఆలోచనను అల్లాహ్ తఆలా వశపరచుకుంటాడు. అప్పుడు ఏదేని వ్యాఖ్య లేదా పని మతిమరుపు లేదా పొరపాటు రూపంలో వారి ద్వారా సంభవిస్తుంది. ఉద్దేశపూర్వకంగా చేసిన ఆ వివేకం బహిర్గమగుతుంది. అనంతరం దైవవాణి నది అతి వేగంగా ప్రవహించడం మొదలువుతుంది. పొరపాటు మధ్యలో లేకుండా పోతుంది. ఒక రకంగా అది సంభవించనే లేదనిపిస్తుంది.....కావున మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుమారు పది లక్షల వ్యాఖ్యాలు, పనులు పూర్తిగా దైవస్వరూపంగా కనిపిస్తున్నాయి. ప్రతి మాటలో, పనులలో, కదలికలలో, వ్యాఖ్యాలలో, కార్యములలో పవిత్ర ఆత్మ ప్రకాశిస్తున్నట్లు కాంతులు కనిపిస్తున్నాయి. అలాంటప్పుడు ఒకట్రెండు విషయాలలో మానవ లోపం కనిపించినచో నష్టమేమిటి. మానవుడైనందున ఏదో ఒక సారి ఇలా జరుగుట కూడ అనివార్యమే. తద్వారా అన్యారాధనలో ప్రజలు చిక్కుకోండా ఉండగలరు.

కనుక ఏదేని హదీస్ లేదా జీవిత చరిత్ర పుస్తకంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర గురించి ఏదేని కథనం ప్రస్తావించబడినచో అది పైన సూచించబడిన పవిత్ర ఖుర్ఆన్ సూక్తి ఆధారంగా మరియు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రచన ఆధారంగా ఈ విషయాలను చూడవలెను, గమనించవలెను. కాని ఆరోపించకూడదు. ప్రతి పశ్చిమ రచయిత మాటను నమ్మకూడదు. మనం సమాధానం చెప్పలేక పోయామని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవ, మర్యాదలను ఇలా ఏర్పరచవలెను. కేవలం నినాదాలు చేయడంతో సరిపోదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. రెండు రోజుల తర్వాత రమజాన్ కూడ ప్రారంభమవుతుంది. రమజాన్‌తో ప్రయోజనం పొందుటకు అల్లాహ్ తఆలా ప్రతి ఒక్కరిని అనుగ్రహించుగాక! ఇందుకు దుఆ కూడ చేయండి మరియు ప్రయత్నించండి.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ గౌ॥ చౌధ్రీ ముహమ్మద్ అన్వర్ రియాజ్ గారు వల్లు చౌధ్రీ ముహమ్మద్ ఇస్లాం గారి సద్గుణాలను ప్రస్తావించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*